Srinivasa
Hy-Line®

డబ్ల్యు-80 కమర్షియల్ లేయర్స్ - ఇండియా ఎడిషన్

# మేనేజ్‌మెంట్ గైడ్



హై-లైన్®

డబ్ల్యు - 80

# హై - లైన్

## డబ్ల్యు-80 లేయర్ మేనేజ్‌మెంట్ గైడ్ (2019)

## ఈ మేనేజ్‌మెంట్ గైడు ఉపయోగం

ఉత్తమమైన యాజమాన్య పద్ధతులను పాటించినప్పుడే డబ్ల్యు–80 కోళ్ళ జన్యు పరమైన గుడ్ల ఉత్పత్తి సామర్థ్యాన్ని పూర్తిగా పొందగలుగుతారు. ప్రపంచవ్యాప్తంగా డబ్ల్యు–80 కోళ్ళ నుండి, అత్యుత్తమ ఫలితాలనిచ్చిన యాజమాన్య పద్ధతులు ఈ చిన్న పుస్తకంలో పొందు పరచబడినవి. యాజమాన్య పద్ధతులలోను, పోషకాహార విలువలలోను, కొత్త పరిజ్ఞానము లభించినప్పుడు ఈ పుస్తకము తిరిగి ప్రచురించబడుతుంది.

ఈ పుస్తకంలో పొందుపరిచిన విషయాలను ఉత్తమ సూచనలుగా మాత్రమే స్వీకరించాలి. స్థానిక వాతావరణ పరిస్థితులు, వ్యాధులు, దాణా వంటివానిలోని మార్పులన్నింటిని ఈ పుస్తకంలో పొందుపరచటం సాధ్యము కాదు. ఈ పుస్తకంలో ఇవ్వబడిన ఉత్పత్తి ప్రమాణాలు, డబ్ల్యు–80 కోళ్ళ నుండి మీరు పొందే ఫలితాలకు గ్యారంటీగా గాని, వారంటీ గాని భావించరాదు. ఫారం నిర్వహణలో వచ్చే ఒడిదుడుకులను ముందుగానే గ్రహించి, వాటి నివారణా మార్గాలను సకాలంలో ఆచరించటం పైన మీరు పొందే ఫలితాలు ఆధారపడి ఉంటాయి. ఈ పుస్తకంలో పొందుపరచిన సూచనలను అత్యంత జాగ్రత్తతో పొందుపరచినప్పటికి, ఈ పుస్తకంలో జరిగిన పొరపాట్లకు హై–లైన్ ఇంటర్నేషనల్ వారు గాని, శ్రీనివాసా ఫార్మ్స్ ప్రైవేట్ లిమిటెడ్ వారు కాని బాధ్యులు కారు.

# విషయ సూచిక


| | |
|---|---|
| హై-లైన్ డబ్ల్యు-80 కోళ్ళ ఉత్పత్తి లక్ష్యాలు (సంక్షిప్తంగా) | 2 |
| హై-లైన్ డబ్ల్యు-80 కోళ్ళ ఉత్పత్తి లక్ష్యాలు | 3 - 5 |
| కేజెస్‌లో బ్రూడింగు యాజమాన్యం | 6 - 7 |
| బ్రూడింగ్ సమయంలో వెలుతురు | 8 |
| త్రాగు నీటి పరికరాలు | 8-9 |
| ముక్కులు కత్తిరించినపుడు తీసుకోవలసిన జాగ్రత్తలు | 9 |
| ముక్కులు కత్తిరింపు (ఐ.ఆర్.బి.టి. పద్ధతి) | 10 |
| పిల్లలు ఎదిగే వయస్సు | 11 |
| 18 వారముల వయస్సు వరకు శరీర బరువు, యూనిఫార్మిటి | 12 |
| కేజెస్‌లో ఒక కోడికి జాగా, వయస్సు, వారములు | 12 |
| గ్రోయరు నుండి లేయర్ కేజెస్‌కు కోళ్ళ తరలింపు | 13 |
| కోళ్ళ పెంపకంలో ముఖ్యమైన దశలు | 14-15 |
| లైటింగ్ ప్రోగ్రాం | 16 |
| ప్రక్కన మెష్ ఉన్న షెడ్లకు నీడ | 17 |
| త్రాగు నీటి నాణ్యత | 18 |
| గాలి నాణ్యత | 19 |
| సున్నపురాయి ముక్కల పరిమాణము | 19 |
| కోళ్ళ దాణాలో మొక్కజొన్న ముక్కల పరిమాణము | 20 |
| దాణా పలుకుల పరిమాణం ఉండ వలసిన పద్ధతి | 20 |
| హై-లైన్ డబ్ల్యు-80 కోళ్ళలో వయస్సును బట్టి దాణాలోని మార్పులు | 21 |
| ఎదిగే వయస్సు దాణాలో పోషక విలువలు | 22 |
| 19-26 వారాల వయస్సులో మార్పులు | 23 |
| గ్రుడ్ల ఉత్పత్తి దశలో దాణాలో ఉండవలసిన పోషక విలువలు | 24 |
| గ్రుడ్ల ఉత్పత్తి దశలో వయస్సును బట్టి, రోజూ తినే దాణాను బట్టి దాణాలో ఉండవలసిన పోషక విలువలు | 25 |
| డబ్ల్యు-80 కోళ్ళ వయస్సును బట్టి అవసరమగు విటమిన్లు మరియు మినరల్సు | 26 |
| వ్యాధుల నియంత్రణ | 27-28 |
| కోళ్ళ గ్రుడ్ల ఉత్పత్తి, శరీర బరువు, మరణముల శాతము గ్రాఫ్ | 29 |
| దాణా సరుకులలో పోషక విలువలు | 30 |
| ఒక గ్రుడ్డుకు దాణా ఖరీదు | 31-32 |

## హై-లైన్ డబ్ల్యు-80 కోళ్ళ ఉత్పత్తి లక్ష్యాలు (సంక్షిప్తంగా)

| | |
|---|---|
| **ఎదిగే వయస్సు (18 వ వారం వరకు)** | |
| బ్రతికి ఉన్న కోళ్ళు శాతము | 96.9 |
| తిన్న ఆహారము | 5.64 - 6.23 కేజీలు |
| 18వ వారం శరీర బరువు | 1.25 - 1.27 కేజీలు |
| **గుడ్లు పెట్టే వయస్సు (19-100వారములు)** | |
| "పీక్" దశలో గ్రుడ్ల శాతము | 96 |
| 60వ వారం వరకు హెన్-హౌస్డ్ గ్రుడ్లు | 255.3 |
| 100వ వారం వరకు హెన్-హౌస్డ్ గ్రుడ్లు | 466.3 |
| 60వ వారం వరకు బ్రతికి ఉన్న కోళ్ళ శాతము | 96.5 |
| 100వ వారం వరకు బ్రతికి ఉన్న కోళ్ళ శాతము | 92.9 |
| 26వ వారంలో సగటు గ్రుడ్డు బరువు | 56.0 గ్రాములు |
| 32వ వారంలో సగటు గ్రుడ్డు బరువు | 59.0 గ్రాములు |
| 70వ వారంలో సగటు గ్రుడ్డు బరువు | 61.0 గ్రాములు |
| 26వ వారం శరీర బరువు | 1.52 కేజీలు |
| 32వ వారం శరీర బరువు | 1.59 కేజీలు |
| 70వ వారం శరీర బరువు | 1.62 కేజీలు |
| 100వ వారం శరీర బరువు | 1.66 కేజీలు |
| గ్రుడ్డు పెంకు బలము | అత్యుత్తమం |
| 19-100 వారముల మధ్య సగటున రోజుకు దాణా | 101 గ్రాములు/ రోజుకు / కోడికి |
| 19-100 వారముల మధ్య ఒక గ్రుడ్డుకు దాణా | 126 గ్రాములు |

ప్రపంచ వ్యాప్తంగా డబ్ల్యు-80 నుండి పొందిన ఫలితాలు, సంక్షిప్తంగా పైన ఇవ్వబడినవి. సులభంగా నిర్వహించటానికి వీలయిన ప్రొడక్షన్ రికార్డు Hy-Line International Egg Cel ను www.hylineeggcel.com లో ఇవ్వబడినది.




### గ్రుడ్ల పెంకు రంగు

- డబ్ల్యు-80 తెలుపురంగు (05-10) గ్రుడ్లనే సాధారణంగా పెడుతుంది.
- మొదటి వారంలో పెట్టిన గ్రుడ్ల రంగు, తరువాత పెట్టిన గ్రుడ్ల రంగు కంటే, కొంచెము ఎక్కువగా (10-20) ఉంటుంది.
- గ్రుడ్ల నాణ్యత గురించి ఇతర వివరముల కొరకు www.hyline.com లోని "The Science of Egg Quality" అనే వ్యాసాన్ని చూడండి.

# హై-లైన్ డబ్ల్యు-80 కోళ్ళ ఉత్పత్తి లక్ష్యాలు

## ఎదిగే వయస్సు

| వయస్సు (వారములలో) | ఈ వారం వరకు మరణములు (శాతము) | శరీర బరువు (గ్రాములు) | కోడికి రోజుకు దాణా (గ్రాములు) | ఒక కోడి తిన్న దాణా (ఇప్పటి వరకు) | త్రాగే నీరు (కోడికి/రోజుకు మిల్లీ లీటర్లలో) | కేజెస్‌లోని కోళ్ళలో యూనిఫార్మిటి |
|---|---|---|---|---|---|---|
| 1 | 1.0 | 70-80 | 12-14 | 80-100 | 18-28 | > 85% |
| 2 | 1.3 | 120-130 | 15-19 | 190-230 | 23-38 | |
| 3 | 1.5 | 180-190 | 21-25 | 340-410 | 32-50 | |
| 4 | 1.6 | 250-260 | 27-31 | 530-620 | 41-62 | > 80% |
| 5 | 1.7 | 320-350 | 31-35 | 740-870 | 47-70 | |
| 6 | 1.8 | 410-440 | 35-39 | 990-1110 | 53-78 | |
| 7 | 1.9 | 510-550 | 39-43 | 1260-1440 | 59-86 | |
| 8 | 2.0 | 600-650 | 42-46 | 1550-1760 | 63-92 | |
| 9 | 2.1 | 700-740 | 44-50 | 1860-2110 | 66-100 | |
| 10 | 2.2 | 780-840 | 48-53 | 2190-2480 | 71-105 | |
| 11 | 2.3 | 860-910 | 51-56 | 2550-2870 | 76-111 | |
| 12 | 2.4 | 920-990 | 54-59 | 2920-3280 | 80-117 | |
| 13 | 2.5 | 980-1050 | 57-62 | 3320-3710 | 85-123 | > 85% |
| 14 | 2.6 | 1030-1110 | 60-65 | 3730-4160 | 89-129 | |
| 15 | 2.7 | 1080-1160 | 63-68 | 4170-4630 | 94-135 | |
| 16 | 2.8 | 1130-1210 | 67-72 | 4640-5130 | 100-143 | |
| 17 | 3.0 | 1170-1250 | 70-75 | 5120-5660 | 104-149 | > 90% |
| 18 | 3.1 | 1250-1270 | 74-81 | 5640-6230 | 111-162 | |

**సూచన :**

ఒక కోడి రోజుకు త్రాగే నీరు వాతావరణంలోని ఉష్ణోగ్రతను బట్టి మారును. సాధారణ ఉష్ణోగ్రత వద్ద, కోడి రోజుకు త్రాగే నీరు, తినే ఆహారానికి సుమారు రెట్టింపు ఉంటుంది.

## హై-లైన్ డబ్ల్యు-80 కోళ్ళ ఉత్పత్తి లక్ష్యాలు (19-60 వారములు)

| వయస్సు (వారములలో) | ఈ వారంలో గుడ్లు (శాతము) | క్యుములేటివ్ హెన్-హౌస్డ్ గుడ్లు | క్యుములేటివ్ మరణముల (శాతము) | శరీర బరువు (కిలోలు) | ఒక కోడి తినే దాణా రోజుకు (గ్రాములు) | సగటు గ్రుడ్డు బరువు (గ్రాములు) | ఒక గ్రుడ్డుకు దాణా గ్రా॥ (క్యుములేటివ్) |
|---|---|---|---|---|---|---|---|
| 19 | 10.0 | 0.70 | 0.30 | 1.31 | 79 | 42 | 790 |
| 20 | 35.0 | 3.20 | 0.50 | 1.37 | 82 | 43 | 352 |
| 21 | 56.0 | 7.05 | 0.70 | 1.39 | 87 | 45 | 246 |
| 22 | 80.0 | 12.60 | 0.90 | 1.43 | 89 | 47 | 187 |
| 23 | 88.0 | 18.65 | 1.00 | 1.46 | 91 | 50 | 161 |
| 24 | 91.0 | 24.90 | 1.20 | 1.48 | 92 | 52 | 146 |
| 25 | 93.0 | 31.35 | 1.40 | 1.50 | 94 | 54 | 137 |
| 26 | 94.0 | 37.85 | 1.50 | 1.52 | 95 | 56 | 131 |
| 27 | 95.0 | 44.40 | 1.60 | 1.54 | 96 | 57 | 127 |
| 28 | 95.0 | 50.95 | 1.70 | 1.55 | 97 | 58 | 124 |
| 29 | 95.0 | 57.50 | 1.80 | 1.56 | 98 | 58 | 122 |
| 30 | 95.0 | 64.00 | 1.90 | 1.57 | 99 | 59 | 120 |
| 31 | 96.0 | 70.50 | 1.95 | 1.58 | 100 | 59 | 119 |
| 32 | 96.0 | 77.10 | 2.00 | 1.59 | 101 | 59 | 118 |
| 33 | 96.0 | 83.65 | 2.15 | 1.59 | 101 | 60 | 117 |
| 34 | 95.0 | 90.25 | 2.20 | 1.59 | 102 | 60 | 117 |
| 35 | 95.0 | 96.75 | 2.25 | 1.59 | 103 | 61 | 116 |
| 36 | 95.0 | 103.25 | 2.30 | 1.59 | 103 | 61 | 116 |
| 37 | 95.0 | 109.75 | 2.35 | 1.59 | 103 | 61 | 116 |
| 38 | 95.0 | 116.25 | 2.40 | 1.59 | 103 | 61 | 115 |
| 39 | 95.0 | 122.75 | 2.45 | 1.59 | 103 | 61 | 115 |
| 40 | 95.0 | 129.20 | 2.50 | 1.59 | 103 | 62 | 115 |
| 41 | 95.0 | 135.70 | 2.55 | 1.59 | 103 | 62 | 115 |
| 42 | 95.0 | 142.15 | 2.60 | 1.59 | 103 | 62 | 115 |
| 43 | 95.0 | 148.65 | 2.65 | 1.60 | 103 | 62 | 114 |
| 44 | 95.0 | 155.10 | 2.70 | 1.60 | 103 | 62 | 114 |
| 45 | 95.0 | 161.55 | 2.75 | 1.60 | 103 | 62 | 114 |
| 46 | 94.0 | 167.35 | 2.80 | 1.60 | 103 | 62 | 114 |
| 47 | 94.0 | 174.40 | 2.85 | 1.60 | 103 | 62 | 114 |
| 48 | 94.0 | 180.75 | 2.90 | 1.60 | 103 | 62 | 114 |
| 49 | 94.0 | 187.15 | 2.95 | 1.60 | 103 | 62 | 114 |
| 50 | 94.0 | 193.50 | 3.00 | 1.60 | 103 | 62 | 114 |
| 51 | 94.0 | 199.90 | 3.05 | 1.60 | 104 | 62 | 114 |
| 52 | 93.0 | 206.25 | 3.10 | 1.60 | 104 | 63 | 114 |
| 53 | 93.0 | 212.50 | 3.15 | 1.61 | 104 | 63 | 114 |
| 54 | 92.0 | 218.80 | 3.20 | 1.61 | 104 | 63 | 114 |
| 55 | 92.0 | 225.00 | 3.25 | 1.61 | 104 | 63 | 114 |
| 56 | 91.0 | 231.15 | 3.30 | 1.61 | 104 | 63 | 114 |
| 57 | 90.0 | 237.25 | 3.35 | 1.61 | 104 | 63 | 114 |
| 58 | 90.0 | 243.30 | 3.40 | 1.61 | 104 | 63 | 115 |
| 59 | 89.0 | 249.35 | 3.45 | 1.61 | 104 | 63 | 115 |
| 60 | 89.0 | 255.30 | 3.50 | 1.61 | 104 | 63 | 115 |

## హై-లైన్ డబ్ల్యు-80 కోళ్ళ ఉత్పత్తి లక్ష్యాలు గ్రుడ్లు పెట్టే వయస్సులో (61-100 వారములు)

| వయస్సు (వారములలో) | ఈ వారంలో గుడ్లు (శాతము) | క్యుములేటివ్ హెన్-హౌస్‌డ్ గ్రుడ్లు | క్యుములేటివ్ మరణముల (శాతము) | శరీర బరువు (కిలోలు) | ఒక కోడి తినే దాణా రోజుకు (గ్రాములు) | సగటు గ్రుడ్డు బరువు (గ్రాములు) | ఒక గ్రుడ్డుకు దాణా గ్రా॥ (క్యుములేటివ్) |
|---|---|---|---|---|---|---|---|
| 61 | 88.0 | 261.63 | 3.50 | 1.61 | 104 | 61 | 117 |
| 62 | 88.0 | 267.57 | 3.60 | 1.61 | 104 | 61 | 117 |
| 63 | 88.0 | 273.50 | 3.70 | 1.62 | 104 | 61 | 117 |
| 64 | 87.0 | 279.37 | 3.80 | 1.62 | 104 | 61 | 117 |
| 65 | 87.0 | 285.22 | 3.90 | 1.62 | 105 | 61 | 117 |
| 66 | 86.0 | 291.01 | 4.00 | 1.62 | 105 | 61 | 118 |
| 67 | 85.0 | 296.72 | 4.10 | 1.62 | 105 | 61 | 118 |
| 68 | 85.0 | 302.42 | 4.20 | 1.62 | 105 | 61 | 118 |
| 69 | 84.0 | 308.06 | 4.30 | 1.62 | 105 | 61 | 118 |
| 70 | 84.0 | 313.68 | 4.40 | 1.62 | 104 | 61 | 118 |
| 71 | 84.0 | 319.30 | 4.50 | 1.62 | 104 | 62 | 119 |
| 72 | 83.0 | 324.85 | 4.60 | 1.62 | 104 | 62 | 119 |
| 73 | 83.0 | 330.40 | 4.70 | 1.63 | 104 | 62 | 119 |
| 74 | 82.0 | 335.87 | 4.80 | 1.63 | 103 | 62 | 119 |
| 75 | 82.0 | 341.33 | 4.90 | 1.63 | 103 | 62 | 120 |
| 76 | 81.0 | 346.73 | 5.00 | 1.63 | 103 | 62 | 120 |
| 77 | 81.0 | 352.11 | 5.10 | 1.63 | 103 | 62 | 120 |
| 78 | 80.0 | 357.43 | 5.20 | 1.63 | 103 | 62 | 120 |
| 79 | 80.0 | 362.74 | 5.30 | 1.63 | 103 | 62 | 120 |
| 80 | 79.0 | 367.98 | 5.40 | 1.63 | 103 | 62 | 121 |
| 81 | 79.0 | 373.22 | 5.45 | 1.63 | 103 | 63 | 121 |
| 82 | 78.0 | 378.38 | 5.50 | 1.63 | 103 | 63 | 121 |
| 83 | 78.0 | 383.55 | 5.55 | 1.64 | 103 | 63 | 121 |
| 84 | 77.0 | 388.64 | 5.60 | 1.64 | 103 | 63 | 122 |
| 85 | 77.0 | 393.74 | 5.65 | 1.64 | 103 | 63 | 122 |
| 86 | 77.0 | 398.83 | 5.70 | 1.64 | 103 | 63 | 122 |
| 87 | 76.0 | 403.85 | 5.75 | 1.64 | 103 | 63 | 122 |
| 88 | 76.0 | 408.87 | 5.80 | 1.64 | 103 | 63 | 123 |
| 89 | 76.0 | 413.89 | 5.85 | 1.64 | 103 | 63 | 123 |
| 90 | 75.0 | 418.84 | 5.90 | 1.64 | 103 | 63 | 123 |
| 91 | 75.0 | 423.78 | 6.00 | 1.65 | 102 | 63 | 123 |
| 92 | 74.0 | 428.65 | 6.20 | 1.65 | 102 | 63 | 124 |
| 93 | 74.0 | 433.52 | 6.30 | 1.65 | 102 | 63 | 124 |
| 94 | 73.0 | 438.31 | 6.40 | 1.65 | 102 | 63 | 124 |
| 95 | 73.0 | 443.10 | 6.50 | 1.65 | 102 | 63 | 125 |
| 96 | 72.0 | 447.81 | 6.70 | 1.66 | 102 | 63 | 125 |
| 97 | 72.0 | 452.52 | 6.80 | 1.66 | 102 | 63 | 125 |
| 98 | 71.0 | 457.16 | 6.90 | 1.66 | 102 | 63 | 125 |
| 99 | 70.0 | 461.73 | 7.00 | 1.66 | 102 | 63 | 126 |
| 100 | 70.0 | 466.29 | 7.10 | 1.66 | 102 | 63 | 126 |

1. $21^0$ C - 27 $^0$ C సాధారణ ఉష్ణోగ్రతల మధ్య తినే దాణా ఈ పట్టికలో చూపబడినది.
2. 40 వారముల వయస్సు తరువాత గ్రుడ్డు బరువు అదుపు చేయడానికి "ఫేజ్ ఫీడింగ్" పద్ధతిని అనుసరించాలి.
3. కోడి రోజులో తినే దాణా పరిమాణము దాణాలోని శక్తి, వాతావరణంలోని ఉష్ణోగ్రత, కోడి శరీర బరువు, గ్రుడ్ల ఉత్పత్తి శాతము వంటి వానిపైన ఆధారపడి ఉండును.

# కేజెస్‌లో బ్రూడింగు యాజమాన్యం

## పిల్లలను ఫారం వరకు రవాణా చేయుట :

- పిల్లలను రవాణా చేయుటం కోసం నిర్మించిన వాహనాలలో పిల్లలను హేచరీ నుండి ఫారాలకు పంపవలెను.
- వాహనములోని వాతావరణమును నియంత్రించే సదుపాయము కలిగి ఉండాలి. పిల్లల పెట్టె లోపల $26-29^{0}$ సి ఉష్ణోగ్రత, 70% తేమ ఉండాలి. నిమిషానికి కనీసం 0.7 ఘ.మీ. గాలి ప్రసరణ ఉండాలి.
- కోడిపిల్లల పెట్టెల వరుసల మధ్య గాలి ప్రసరణకు వీలుగా ఖాళీ ప్రదేశము ఉండాలి.

## కోడి పిల్లలను షెడ్డులో వదిలిపెట్టుట

- పిల్లలను త్వరగానూ, జాగ్రత్తగాను బ్రూడర్లులోనికి మార్చాలి.
- పిల్లలను పై వరస కేజేస్‌లో పెంచాలి. నీరు తాగే పాత్రలు, నిపుల్స్ పైన నీడ పడకూడదు.

## పిల్లలు వచ్చే ముందు షెడ్డును సిద్ధము చేయుట

- పిల్లలు వచ్చే ముందుగానే షెడ్డును పూర్తిగా శుభ్రపరిచి, క్రిమిసంహారక మందులను చల్లి సిద్ధం చేసి ఉంచాలి.
- షెడ్డును శుభ్రపరిచి, మందులు చల్లిన తరవాత కనీసం 2 వారములు ఖాళీగా ఉంచవలెను.
- షెడ్డు శుభ్రపరచు, విధానంలో మరింత పరిజ్ఞానము కొరకు www.hyline.com లోని "Growing Management of Commercial Pullets" లోని ఇంగ్లీషు, తెలుగు వ్యాసాలను చదవండి.
- కోడి పిల్లలను విడిచి పెట్టటానికి 24 గం॥ ముందు నుండి, షెడ్డులోపల, పిల్లల ఎత్తులో $33-36^{0}$సి ఉష్ణోగ్రత, 60% తేమ ఉండేలా చూడాలి
- మేత తొట్టెలను దాణాతో పూర్తిగా నింపాలి. చిక్ గార్డులను సరిచేయాలి.
- మొదటి వారం వయస్సులో పిల్లల వద్ద వెలుగు కనీసం 30–50 లక్స్ ఉండాలి. ఈ వెలుగు పిల్లలు దాణా తినటానికి, నీరు త్రాగటానికి త్వరగా అలవాటు పడటానికి ఉపయోగపడుతుంది.

## బ్రూడింగ్ యాజమాన్యము

- కేజెస్‌లో పేపరు మీద కనీసం మొదటి 3 రోజుల పాటు మేతను వేయాలి. దీని వలన కోళ్ళు మేత తినటానికి అలవాటు పడతాయి. ఐ.ఆర్.బి.టి. చేసిన పిల్లలకు మొదటి 7 రోజులు పేపరు మీద దాణా వేయాలి.
- మేతను పేపరు మీద ముందు భాగంలో వేయాలి. దీని వలన పిల్లలు ముందుకు జరిగి మేత తొట్టెలోని దాణా తినడానికి అలవాటు పడతాయి.
- 7 రోజుల తర్వాత కేజెస్‌లోని పేపరు తీసివేయాలి.
- నీళ్ళలో విటమిన్లు, ఎలక్ట్రొలైట్లు వాడాలి.
- పిల్లల బరువు 7వరోజుకు, వచ్చినప్పటి బరువు కంటే, రెట్టింపు కావాలి.
- పిల్లలు సౌఖ్యంగా ఉండేలా వేడి, తేమ, గాలి ప్రసరణ ఉండాలి.
- గాలిలో తేమ 60% కంటే పెరిగినప్పుడు, ప్రతి 5% పెరుగుదలకు బ్రూడరులో వేడిని $1^{0}$ సి తగ్గించాలి.
- పిల్లలకు చల్లటి త్రాగునీటిని ఇవ్వరాదు.



పిల్లలు తొట్టిలోని దాణా మొదటి రోజు నుండి తినడానికి వీలుగా చిక్ గార్డును సరిచేయాలి.



పేపరు మీద వేసే దాణాను ముందు పక్క ఫీడరు వైపుకు వేస్తే, పిల్లలు తొట్టె నుండి దాణా తినటానికి త్వరగా అలవాటు పడతాయి.

# కేజెస్‌లో బ్రూడింగు యాజమాన్యం




**సరైన పద్ధతి**
పిల్లలు కేజ్ అంతటా సమానంగాను, చలాకీగాను ఉండాలి.




**ఎక్కువ చలి**
పిల్లలకు తగినంత వేడి లేక, గుంపులుగా ఉంటాయి.




**గాలి ప్రసరణలో అసమానతలు**
పిల్లలు కేజెస్‌లో ఒక పక్కకు చేరతాయి.

| వయస్సు | కేజెస్‌లో ఉష్ణోగ్రత | నేలపైన ఉష్ణోగ్రత | వెలుగు (లక్స్) | వెలుతురు గంటలు |
|---|---|---|---|---|
| 0–3 రోజులు | 33–36°C | 35–36°C | 30–50 లక్స్ | 22 గం॥ల వెలుగు, 2 గంటల చీకటి లేదా ప్రతి 4 గం॥ల వెలుగు 2 గం॥ల చీకటి |
| 4–7 రోజులు | 30–32°C | 33–35°C | 30–50 లక్స్ | 21 గం॥ల వెలుగు, 3 గంటల చీకటి లేదా ప్రతి 4 గం॥ల వెలుగు 2 గం॥ల చీకటి |
| 8–14 రోజులు | 28–30°C | 31–33°C | 25 లక్స్ | 20 గంటలు |
| 15–21 రోజులు | 26–28°C | 29–31°C | 25 లక్స్ | 18.5 గంటలు |
| 22–28 రోజులు | 23–26°C | 26–27°C | 25 లక్స్ | 17 గంటలు |
| 29–35 రోజులు | 21–23°C | 23–25°C | 5–15 లక్స్ | 15.5 గంటలు |
| 36–42 రోజులు | 21°C | 21°C | 5–15 లక్స్ | 14 గంటలు |

## గాలిలో తేమ




**పిల్లల ఆహార కోశము (క్రాప్) నిండినదా ?**
**పిల్లలు సరిగా దాణా తింటున్నాయా ?**

| కేజెస్‌లో పిల్లలు వేసిన తర్వాత గంటలు | క్రాప్ ఆహారంతో నిండిన శాతము |
|---|---|
| 6 | 75% |
| 12 | 85% |
| 24 | 100% |



క్రాప్ దాణాతో నిండిన పిల్ల — క్రాప్‌లో దాణా లేని పిల్ల

అతి తక్కువ లేక అతి ఎక్కువ ఉష్ణోగ్రత వల్ల క్రాప్ నిండే శాతము తగ్గిపోతుంది.

### గాలిలో తేమ తక్కువగా ఉంటే :

- కోళ్ళకు అసౌకర్యం
- శరీరం నుండి ఎక్కువ నీరు ఆవిరిగా పోతుంది
- పిల్లల మలద్వారం మురికిగా ఉంటుంది (పేస్టీ వెంట్)
- పిల్లలు కలత చెంది, పొడుచు కోవటం మొదలవుతుంది.
- శరీరంపై ఈకలు సరిగా ఉండవు.
- వాతావరణంలో దుమ్ము పెరుగుతుంది.

### గాలిలో తేమ ఎక్కువగా ఉంటే :

- కోళ్ళ పెంట తడిగా ఉంటుంది.
- అమ్మోనియా పెరుగుతుంది.
- గాలి నాణ్యత తగ్గుతుంది.

## బ్రూడింగ్ సమయంలో వెలుతురు

- రోజులో నాలుగు సార్లు, ప్రతిసారి 4 గం॥ల వెలుతురు, 2 గం॥ల చీకటి చప్పున మార్చి, మార్చి ఇవ్వటం అత్యుత్తమ పద్ధతి.
- ఈ పద్ధతి సాధ్యంకానప్పుడు మొదటి 3 రోజులు 22 గం॥ వెలుగు, 2 గం॥ల చీకటి, తరువాత 4 రోజులు 21 గం॥ వెలుతురు, 3 గం॥ల చీకటి ఇవ్వాలి.
- 24 గంటలు వెలుతురు ఇవ్వరాదు.
- మొదటి వారంలో 30-50 లక్స్ ఉండే కాంతి ఇవ్వటం వలన పిల్లలు క్రొత్త ప్రదేశానికి, వాతావరణానికి, దాణా, నీరు తీసుకోవటానికి త్వరగా అలవాటుపడతాయి.
- మొదటివారం తరువాత వెలుగు తీవ్రతను (లక్స్) తగ్గించటంతో పాటు, వెలుగు ఇచ్చే గంటలను క్రమేపీ తగ్గించాలి (వివరములకు 7వ పేజీ చూడండి)

### పిల్లలకు వెలుగు, చీకటి మార్చి, మార్చి ఇవ్వటం :




- మొదటి 1-2 వారాలలో, ఈ పద్ధతిలో వెలుగు, చీకటి ఇవ్వటం అత్యుత్తమ పద్ధతి.
- ఈ పద్ధతిలో చీకటిగా ఉన్నప్పుడు పిల్లలకు విశ్రాంతి లభించి, వాటి సహజ సిద్ధమైన ప్రవర్తనకు తోడ్పడుతుంది.
- ఈ పద్ధతిలో మొదటి వారం మరణములు తగ్గి, పిల్లల బరువు ఎక్కువగా ఉంటుంది.
- ఈ పద్ధతిలో వాక్సినేషన్ల వలన కలిగే వ్యాధి నిరోధక శక్తి ఎక్కువగా లభిస్తుంది.

## త్రాగునీటి పరికరాలు

- పిల్లల కేజెస్‌లోను, పెద్ద కోళ్ళ కేజెస్‌లోను ఒకే విధమయిన నీటి పరికరాలు ఉండాలి. $360^0$ నిపిల్స్ ఉత్తమమయినవి.
- త్రాగు నీటిని తరచుగా కెమికల్, బాక్టీరియల్ పరీక్షలు జరపాలి. నీటినమూనాలను బోరు, టాంకు, కేజెస్‌లోని పైపులు మొదటి నుండి, చివరి నుండి సేకరించి, పరీక్షలు జరపాలి.
- పిల్లలు వచ్చే ముందే పైపులైన్లను "ఫ్లష్" చేయాలి.
- పిల్లల, పెద్ద కోళ్ళ షెడ్లలోని పైపులైన్లను వారానికి ఒక సారి "ఫ్లష్" చేయాలి.
- ఒక్కొక్క నిపిల్ నుండి నిమిషానికి 60 మిల్లీ లీటర్లు నీళ్ళు వచ్చేలా ఉండాలి.
- షెడ్డులోని కోళ్ళు రోజూ త్రాగే నీటిని నమోదు చేయాలి. త్రాగునీటి పరిమాణం తగ్గటం రాబోవు సమస్యలకు మొదటి సూచన.







1. "కప్ డ్రింకర్లు" ఉంటే, మొదటి 3 రోజులు వాటిని మనుషులు నింపాలి.
2. డ్రింకర్లు, చానల్సు వంటి వాటిని ప్రతి రోజూ శుభ్రపరచాలి. మొదటి 3రోజుల నీటి ఒత్తిడి (ప్రెజర్) పెంచి, నిపిల్ చివర నీటి బొట్టు ఉండేలా చేస్తే, పిల్లలు నీరు త్రాగటానికి త్వరగా అలవాటు పడతాయి.
3. ఐ.ఆర్.బి.టి. చేసిన పిలల్లకు తప్పకుండా నీటి కొరకు $360^0$ నిపిల్స్‌ను కాని, నీటి కప్పులను కాని వాడవలెను.

## ముక్కులు కత్తిరించినపుడు తీసుకోవలసిన జాగ్రత్తలు




ప్లేటులోని రంధ్రముల కొలతలు పిల్ల వయస్సును బట్టి ఉపయోగించాలి.

- 3.56 మి.మీ.
- 4.00 మి.మీ.
- 4.37 మి.మీ.

### ఐ.ఆర్.బి.టి. ద్వారా లేక ఫారంలో ముక్కుల కత్తిరించినప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలు :

- పిల్లలు నీరు త్రాగటం అతిముఖ్యం. ఎక్కువ నీరు త్రాగటానికి వీలుగా $360^0$ నిపిల్స్, నీటిపాత్రలు ఉండాలి.
- నీరసంగాను, అనారోగ్యంగాను ఉన్న పిల్లలకు ముక్కులు కత్తిరించరాదు.
- పిల్లలను పట్టుకున్నప్పుడు, ముక్కులు కత్తిరించినప్పుడు, తొందరపాటు తగదు.
- ముక్కులు కత్తిరించడానికి 2 రోజుల ముందు, 2 రోజుల తర్వాత నీటిలో ఎలక్ట్రోలైట్లు, విటమిన్లు (ముఖ్యంగా విటమిన్ కే) ఇవ్వాలి.
- ముక్కులు కత్తిరించిన పిల్లలను జాగ్రత్తగా గమనించాలి. అవసరమయితే గదిలో వేడిని పెంచాలి.
- ఫీడర్లు దాణాతో నిండుగా ఉండాలి.
- అనుభవజ్ఞులచేతనే ముక్కులు కత్తిరింపచేయాలి.

## ముక్కుల కత్తిరింపు (ఐ.ఆర్.బి.టి. పద్ధతి)

- డబ్ల్యు-80 పిల్లల ముక్కులను హేచరీలో ఐ.ఆర్.బి.టి. పద్ధతి ద్వారా కాని లేక ఫారంలో 7-10 రోజుల మధ్య కత్తిరించటం ద్వారా కాని, అదుపు చేయవచ్చును.
- అవసరమయినచో 6 వారములకు గాని లేక 12-14 వారముల మధ్యకాని మరొకసారి ముక్కులు కత్తిరించ వచ్చును.

### హేచరీలో ఐ.ఆర్.బి.టి. పద్ధతి :

- ఈ పద్ధతిలో పిల్లకు నొప్పి లేకుండాను, దాణా తినటం తగ్గకుండాను, ముక్కు ఎదుగుదలను నియంత్రించ వచ్చును.
- 21-28 రోజుల మధ్య, ముక్కులోని ఐ.ఆర్.బి.టి. చేసిన భాగము రాలిపోతుంది.
- ఐ.ఆర్.బి.టి. చేసిన పిల్లలకు $360^0$ నిపిల్స్‌ను కాని నీటి కప్పులను కాని వాడవలెను.
- ఐ.ఆర్.బి.టి. చేసిన పిల్లలకు 7 రోజుల పాటు పేపరు పైన దాణాను ఇవ్వాలి.
- ఇతర వివరముల కొరకు www.hyline.com లోని "Infrared Beak Treatment" అనే వ్యాసాన్ని చదవండి.


స్థానిక పరిస్థితులను బట్టి ఐఆర్‌బిటి ద్వారా ముక్కు పొడవులో మార్పులు చేసుకోవచ్చును.



ఐఆర్‌బిటి చేసిన వెంటనే ముక్కు


ఐఆర్‌బిటి చేసిన తర్వాత 7 రోజులకు ముక్కు

### సరైన పద్ధతిలో ఫారంలో ముక్కుల కత్తిరింపు :

- ముక్కును కత్తిరించిన తర్వాత 2 సెకండ్ల పాటు $650^0$సి వద్ద బ్లేడుకు ఆనించి ఉంచాలి. ఇంతకంటే సమయం తగ్గినా, బ్లేడు వేడి తగ్గినా ముక్కులు తిరిగి పెరుగుతాయి.
- బ్లేడు వేడి $650^0$సి కంటే పెరిగినా సమయం 2 సెకండ్ల కంటే పెరిగినా, ముక్కు చివర కండరాలు (బల్బు) పెరుగును.
- పైరో మీటరు ద్వారా బ్లేడు వేడిని కొలవ వచ్చును. లేదా బ్లేడు రంగుని బట్టి బ్లేడు వేడిని సుమారుగా అంచనావేయ వచ్చును.

| | | |
|---|---|---|
| < 1200°F | 1200°F (650°C) | > 1200°F |

- ముక్కులు కత్తిరించునప్పుడు, పిల్ల వయస్సును బట్టి ప్లేటులోని సరయిన రంధ్రమును ఉపయోగించండి.



బ్లేడు ఉష్ణోగ్రత $650^0$సి గా చూపుతున్న పైరో మీటరు.


సరైన పద్ధతితో ముక్కులు కత్తిరించబడిన కోళ్ళు

## పిల్లలు ఎదిగే వయస్సు

- పిల్లల పెంపక పద్ధతులపై శ్రద్ధ వహించాలి.
- మొదటి గ్రుడ్డు పెట్టే సమయంలో ఉన్న కోడి బరువు, అవయవాల ఎదుగుదల పైన తదుపరి గ్రుడ్ల సంఖ్య ఆదారపడి ఉంటుంది.
- గ్రుడ్లు మొదలయ్యే సమయంలో సరైన బరువు (1.17 నుండి 1.20 కిలోలు) యూనిఫార్మిటి (90% పైన) ఉన్న కోళ్ళ నుండి అత్యుత్తమ గ్రుడ్ల ఉత్పత్తిని పొందవచ్చును.
- 6,12,18,24,30 వారముల వయస్సులో కోళ్ళ బరువు లక్ష్యానికి (స్టాండర్డు) దగ్గరగా ఉండటము అత్యవసరము.
- 12 వారముల వయస్సు తర్వాత లక్ష్యాని కన్న ఎక్కువ బరువు ఉండరాదు.
- నిర్దేశించిన శరీర బరువు పొందిన తర్వాతనే దాణా రకము మార్చాలి. దాణాలో మార్పులకు సూచించిన వయస్సు ఒక సూచన మాత్రమే.
- బరువు స్టాండర్డు కన్నా తక్కువగా ఉంటే దాణా రకము మార్చకూడదు.
- వాతావరణంలో మార్పులను బట్టి తినే మేతలో హెచ్చుతగ్గులు ఉంటాయి. తినే దాణా పరిమాణాన్ని బట్టి ఫార్ములా మార్చుకోవాలి. వాతావరణంలోని మార్పులను ముందుగానే గుర్తించి, దాణాలో తగిన మార్పులు చేయాలి. వాతావరణంలోని వేడి పెరిగే కొద్ది, తినే దాణా తగ్గుతుంది. వివరములకు www.hyline.com లోని "Understanding Heat Stress in Layers" అనే వ్యాసాన్ని ఇంగ్లీషు లేక తెలుగు భాషలలో చూడవచ్చును.
- డవలపర్ దాణాలో పీచు పదార్థం 5–6 శాతానికి పెంచటం వలన కోడిలోని క్రాప్, గిజర్డు, ప్రేగులు వృద్ధి చెందుతాయి.



## 18 వారముల వయస్సు వరకు శరీర బరువు, యూనిఫార్మిటి




- 30 వారముల వరకు, ప్రతి వారం అవే 100 కోళ్ళను విడివిడిగా తూకం వేసి, బరువును రికార్డు చేసుకోవాలి.
- గ్రుడ్ల కోళ్ళ షెడ్డుకు మార్చే వయస్సులో కోళ్ళు 90% యూనిఫార్మిటీ కలిగి ఉండాలి.
- కోళ్ళను షెడ్డు మార్చినప్పుడు, శరీర బరువు కొద్దిగా తగ్గవచ్చును.
- శరీర బరువును బట్టి దాణాలో మార్పులు చేయవలెను.
- త్రాగే నీటి పరిమాణము, వాతావరణంలోని వేడిని బట్టి మారును.

## కేజెస్‌లో ఒక కోడికి జాగా, వయస్సు, వారములు

| వయస్సు వారాల్లలో | 0–6 | 6–17 | 17–100 (20 30 40 50 60 70 80 90 100) |
|---|---|---|---|
| కేజెస్‌లో కోళ్ళకు జాగా వయస్సు వారాల్లలో | | | |
| ఒక కోడికి జాగా | 40 చ॥అం॥ | 60 చ॥అం॥ | 65 చ॥అం॥ |
| నిపిల్స్ | 8 కోళ్ళకు 1 నిపిల్ | 5 కోళ్ళకు ఒక నిపిల్ | 4 కోళ్ళకు 1 నిపిల్, ప్రతి కోడికి 2 నిపిల్స్ అందుబాటులో ఉండాలి. |
| మేతతొట్టె ఒక కోడికి జాగా | 2.25 అం॥ | 4 అం॥ | 4 అం॥ |

వాతావరణ పరిస్థితులు, కేజేస్‌లో రకాలు, ప్రభుత్వ విధానాలను బట్టి కొలతలు మారవచ్చును.

# గ్రోయరు నుండి లేయర్ కేజెస్‌కు కోళ్ళ తరలింపు

- 16 వారాల వయస్సు పూర్తయ్యేలోగా కోళ్ళను లేయర్ కేజెస్‌కు మార్చాలి. ఆలస్యమయితే కోళ్ళలో యూనిఫార్మిటీ తగ్గి, కొన్ని కోళ్ళు కొవ్వు పట్టవచ్చును. గ్రుడ్ల ఉత్పత్తి ఆలస్యము కావటం "పీక్" ఉత్పత్తి రాకపోవటం కూడా జరగవచ్చును.
- గ్రోయర్ కేజెస్, లేయరు కేజెస్‌లో మేతకు, నీటికి ఒకే విధమైన ఏర్పాట్లు ఉండాలి.
- పుంజు పిల్లలను వీలయినంత త్వరగా తీసివేయాలి.
- లేయరు కేజెస్‌కు మార్చే ముందు 3 రోజులు, తర్వాత 3 రోజులు నీటిలో విటమిన్లు, ప్రోబయోటిక్స్, విటమిన్ సి కలపాలి. దాణాలో ప్రోటీన్లు, ఎనర్జీని పెంచాలి.
- లేయరు కేజెస్‌కు మార్చిన తర్వాత 6 గంటలలోపు నీరు బాగా తాగేలా చూడాలి.
- లేయరు కేజెస్‌లో మొదటి 3 రోజులు వెలుతురు (లక్స్) పెంచి, కోళ్ళు కొత్త వాతావరణానికి అలవాటు పడేలా చూడాలి.
- ప్రతి రోజు మరణించిన కోళ్ళను తీసివేయాలి.
- వారాణికి 0.1% కన్న ఎక్కువ మరణాలు సంభవిస్తే, కారణాలను తెలుసుకుని తగిన నివారణ చర్యలు తీసుకోవాలి.
- కోళ్ళను కొత్త షెడ్డులోనికి త్వరత్వరగా, ఉదయం పూట, అన్నింటిని ఒకే రోజు మార్చాలి. దీని వలన వాని దినచర్యలో మార్పురాదు.
- పై కేజెస్ నీడ క్రింద కేజెస్ పైన పడకుండా లైటు బల్బులను అమర్చుకోవాలి. బల్బులు కేజెస్ పైన కాకుండా, నడిచే దారులపైన ఏర్పాటు చేసుకోవాలి.

# కోళ్ళ పెంపకంలో ముఖ్యమైన దశలు

**వయస్సు** | **కేజెస్‌లో పెంపకం**

**0 — 24-48 గంటలు**
పిల్లలు రావటానికి 24-48 గంటల ముందు బ్రూడింగు షెడ్డును వేడి చేయాలి.

**1 వారం — 7-10 రోజులు**
ఐఆర్‌బిటి చేయని పిల్లలలో ముక్కులను క్రమ పద్ధతిలో కత్తిరించాలి.

**2 వారాలు — 2 వారములు**
కేజెస్‌లో వేసిన పేపరును తీసి వేయాలి. పిల్లలకు ఎక్కువ జాగా ఉండేలా పిల్లలను అన్ని బాక్సులలోకి సర్దాలి.

**7 వారాలు — 7-13 వారములు**
వాక్సినేషన్లు చేసేటప్పుడు పుంజు పిల్లలను తీసి వేయాలి.

**14 వారాలు — 14-16 వారములు**
లేయరు షెడ్డులో ఉండే కాంతిని (లక్స్) గ్రోయరు షెడ్డులో కూడా ఇవ్వాలి.

**16 వారాలు — 16 వారములు**
కోళ్ళను త్వరగా లేయరు షెడ్డుకు బదిలీ చేయటం వలన అవి ఆ పరిసరాలకు త్వరగా అలవాటు పడతాయి.
కోళ్ళు 1.17 - 1.20 కిలోల బరువు రాగానే వెలుతురు గంటలు పెంచాలి.

**21 వారాలు — 21 వారములు :**
గ్రుడ్డు బరువును ప్రతి 2 వారములకు తెలుసుకోవాలి. అవసరమైతే గ్రుడ్డు బరువును అదుపు చేయడానికి దాణా ఫార్ములాలో మార్పులు చేయాలి.

- కోళ్ళను కొత్త షెడ్డులోనికి త్వరత్వరగా, ఉదయం పూట అన్నింటిని ఒకే రోజు మార్చాలి. దీని వలన వాని దినచర్యలో మార్పురాదు.
- షెడ్లు మార్చటం, వాక్సినేషన్లు చేయటం, బరువు తూచటం వంటి సమయాల్లో కోళ్ళ ఎక్కువ బెదరకుండా, సున్నితంగా పట్టు కోవాలి.
- కోళ్ళను రెండు కాళ్ళు కాని, రెండు రెక్కలు కాని పట్టు కోవాలి.
- కోళ్ళను తిరిగి సున్నితంగా కేజెస్‌లో వెయ్యాలి.
- కోళ్ళను సున్నితంగా పట్టు కోవటంలో పనివారికి తర్ఫీదునివ్వాలి.
- ఒకేసారి 3 కోళ్ళకంటే ఎక్కువగా ఒకే చేతిలో పట్టుకొనరాదు.
- దాణా ఫార్ములాలో మార్పులు చేయటం ద్వారా గ్రుడ్డు బరువును కొంతవరకు అదుపులో ఉంచవచ్చును.



# కోళ్ళ పెంపకంలో ముఖ్యమైన దశలు




## ■ శరీర బరువు చూడవలసిన వయస్సు

- షెడ్డులోని అన్ని ప్రాంతాల నుండి అన్ని వరసలలోను, కొన్ని బాక్సులలోని అన్ని కోళ్ళను తూకం వేయాలి.
- ఎంచుకున్న బాక్సులకు గుర్తుపెట్టుకుని, ప్రతిసారి ఆ బాక్సులలోని కోళ్ళనే తూకం వేయాలి.
- ప్రతి వారంలోను ఒకేరోజున ఒకే సమయానికి అవే కోళ్ళను తూకంవేయాలి.

### 0-3 వారములు

- కనీసం పది బాక్సులలోని పిల్లలను తూకం వేయాలి. ఒక బాక్సులోని అన్ని పిల్లలను గుంపులుగా బరువు చూడవచ్చును. కనీసం 100 పిల్లలను తూకం వేయాలి.

### 4-29 వారములు

- గుర్తించిన బాక్సులలోని అన్ని పిల్లలను (కనీసం 100 పిల్లలు) విడివిడిగా, ప్రతివారం బరువు తూచాలి.
- పిల్లల బరువు యూనిఫార్మిటీని లెక్కకట్టాలి.

### 30-90 వారములు

- 100 కోళ్ళను విడివిడిగా 5 వారములకు ఒకసారి బరువు చూడాలి.
- ప్రతి సారి గుర్తించిన బాక్సులలోని కోళ్ళనే బరువు తూయాలి. యూనిఫార్మిటీని లెక్కకట్టాలి.
- యూనిఫార్మిటీని సులువుగా లెక్కించేందుకు www.hylinebodyweight.com లోని ప్రోగ్రామ్‌ను ఉపయోగించండి.

### కోళ్ళ బరువు తూచేటప్పుడు చేయవలసిన పనులు :

- ఛాతి ఎముక గట్టిదనాన్ని, నిబ్బరాన్ని పరిశీలించాలి. ఛాతి కండరాల పెరుగుదలను గుర్తించాలి.
- పొట్ట భాగంలో కొవ్వును గమనించాలి. శరీరం పైన పేరసైట్ క్రిముల కోసం పరీక్షించాలి.
- వ్యాధి లక్షణాలు ఉంటే గమనించాలి.

## ● సీరా సాంపిల్స్, తీసుకోవలసిన వయస్సు

- www.hyline.com లో "Proper Collection and Handling of Diagnostic samples" వ్యాసాన్ని చూడండి.
ప్రతి బాచ్ నుండి 20-25 సీరా సాంపిల్స్‌ను తీసుకోవాలి.

### 8 వారములు

- వ్యాధి లక్షణాల కొరకు గమనించండి.
- అవసరమయితే వాక్సినేషను ప్రోగ్రామ్‌లో మార్పులు చేయండి.

### 15 వారములు

- లేయరు షెడ్డుకు మార్చే ముందు సీరా సాంపిల్స్ తీసుకుని వ్యాధి లక్షణాలకు పరీక్షించండి.

### 16-24 వారములు

- వాక్సినేషను ప్రోగ్రాము పూర్తయిన తర్వాత, 4 వారముల తర్వాత, సీరా సాంపిల్స్ తీసుకుని, "ఏంటీ బాడీలు" తగినంత ఉన్నదీ, లేనిదే పరీక్షించండి.

### 30-80 వారములు

- ప్రతి 10 వారములకు సీరా సాంపిల్సును తీసుకుని వ్యాధి లక్షణాల కొరకు పరిశీలించండి.

## ▲ గుడ్ల బరువును చూడవలసిన వయస్సు

గుడ్డు బరువును పరీక్షించేటప్పుడు షెడ్డులోని వివిధ ప్రాంతాల నుండి 100 గుడ్లను తీసుకుని విడివిడిగా తూకం వేయాలి. ప్రతిసారి వారంలో ఒకే రోజున, ఒకే సమయంలో గుడ్లను తీసుకోవాలి.

# లైటింగ్ ప్రోగ్రామ్

- వెలుగు తీవ్రతను (లక్స్) రెండు లైటు బల్బుల మధ్య, క్రింది వరుసలోని మేత తొట్టె వద్ద కొలవాలి.
- బల్బులను ఎప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలి. లేనిచో వెలుతురు (లక్స్) తగ్గుతుంది.
- షెడ్డులో చీకటి ప్రదేశాలు లేకుండా చూడాలి. మాడిపోయిన బల్బులను వెంటనే మార్చాలి.
- షెడ్డు అంతటా వెలుగు సమానంగా ఉండేలా బల్బులను అమర్చాలి.
- గ్రోయరు షెడ్డు నుండి లేయరు షెడ్డుకు కోళ్ళను మార్చినపుడు రెండు షెడ్లలోను వెలుతురు గంటలు సమానంగా ఉండాలి.
- కోళ్ళ బరువు 1.17–2.0 కేజీల మధ్య ఉన్నప్పుడు, వెలుతురు గంటలను పెంచాలి. కోళ్ళ బరువు తక్కువగా ఉన్నప్పుడు, లేక యూనిఫార్మిటి తక్కువగా ఉన్నప్పుడు, వెలుతురు గంటలు పెంచరాదు.
- 30 వారముల వయస్సు నాటికి 16 గంటల వెలుగు ఇవ్వాలి.
- అన్ని వరసల కేజెస్‌లోను వెలుతురు సమానంగా ఉండేలా బల్బులను అమర్చుకోవాలి.
- పిల్లలకు మొదటి 7 రోజులు 4గం॥ వెలుగు 2 గం॥లు చీకటి చొప్పున మార్చటం మంచిది. ఇది సాధ్యం కాకపోతే మొదటి 3 రోజులు రోజుకు 22 గం॥, 4 నుండి 7 రోజులలో రోజుకు 21 గంటలు వెలుతురు ఇవ్వాలి.



## ప్రక్కన మెష్ ఉన్న షెడ్లకు నీడ





- వేసవి కాలంలో పగలు షెడ్డులో వెలుతురు, వేడి తగ్గించడానికి కర్టెన్లను సరైన పద్ధతిలో వాడవచ్చును.
- ఈ కర్టెన్లను దుమ్ము లేకుండా పరిశుభ్రంగా ఉంచాలి. దీని వలన గాలి ప్రసరణకు ఆటంకము కలగదు.
- కోళ్ళపైన ఎండ పడకుండా ఉండాలి. నల్లటి కర్టెన్లు వాడితే మంచిది.
- కర్టెన్లు వాడినప్పుడు, షెడ్డలలో ఫ్యాన్‌లు వాడటం మంచిది.

## అర్ధరాత్రి వెలుగు, దాణా




- దీనివలన దాణా తినడం పెరుగుతుంది.
- గ్రోయర్స్‌లో కాని, లేయర్సులో కానీ దాణా తినటం పెరగవలసిన అవసరం ఉన్నప్పుడు ఈ విధానాన్ని పాటించ వచ్చును.
- రాత్రి సమయంలో, గ్రుడ్డు పెంకు తయారయ్యే సమయంలో ఎక్కువ కాల్షియం రక్తంలో ప్రవేశించడానికి ఉపయోగపడుతుంది.
- వేసవి కాలంలోను, గ్రుడ్ల ఉత్పత్తి ఎక్కువగా ఉన్న కాలంలోను, ఎక్కువ దాణా తినటానికి ఉపయోగపడుతుంది.
- దీని వలన కోడి తినే దాణా రోజుకు 2 నుండి 5 గ్రాములు పెరుగుతుంది.

**పాటించవలసిన విధానము :**

- అర్ధరాత్రి 1-2 గంటల పాటు లైట్లు వేసి వెలుగు ఇవ్వాలి.
- లైట్లు వేసే ముందు మేత తొట్టెలలో దాణా వేయ్యాలి.
- లైట్లు వేయ్యడానికి ముందు, వెనక, కనీసం మూడేసి గంటల పాటు చీకటి ఉండాలి.
- రోజులో సాధారణంగా ఇచ్చే 16 గం॥ల వెలుగుకు ఈ అర్ధరాత్రి ఇచ్చే వెలుగు అదనం.
- అర్ధరాత్రి వెలుగు ఆపివేసేటప్పుడు వారానికి 15 నిమిషాల వంతున తగ్గించాలి.

**వేసవిలో వడదెబ్బ :**

ఈ విషయంలో వివరముల కొరకు www.hyline.com లోని "Understanding Heat Stress in Layerss" అనే వ్యాసం తెలుగులోను, ఇంగ్లీషులోను లభిస్తుంది.

# త్రాగు నీటి నాణ్యత

- కోళ్ళకు అన్ని సమయాల్లోనూ నాణ్యమైన త్రాగు నీరు అందు బాటులో ఉండాలి.
- కోళ్ళు త్రాగే నీటి పరిమాణం, తినే దాణా పరిమాణాన్ని ప్రభావితం చేస్తుంది. తక్కువ నీరు త్రాగితే తక్కువ దాణా తింటుంది. ఫలితంగా గ్రుడ్ల ఉత్పత్తి తగ్గుతుంది.
- సాధారణంగా, కోళ్ళు తినే దాణా కంటే త్రాగే నీరు 2.0 రెట్లు అధికంగా ఉంటుంది. ఉష్ణోగ్రత పెరిగితే ఈ నిష్పత్తి ఇంకా పెరుగుతుంది.
- నీటి నాణ్యతను సంవత్సరానికి కనీసం 1-2 సార్లు పరీక్షించాలి.
- నీటిలో కోలిఫామ్ బాక్టీరియా ఉంటే, నీరు జంతువుల విసర్జనతో మలిన మయినట్లు గుర్తించాలి.
- బోరులోని నీరు కనీసం 2 నిమిషాలు పారిన తర్వాతనే సాంపిలు తీసుకోవాలి. సాంపిల్‌ను $10^0$సి కంటే తక్కువ ఉష్ణోగ్రతలో ఉంచి, 24 గం॥లలోగా లాబరేటరీలో ఇవ్వాలి.
- కొన్ని చోట్ల, నీటిలో కాల్షియం, సోడియం, మెగ్నీషియం వంటి పదార్థములు అధిక మోతాదులో ఉంటాయి. అటువంటి చోట దాణా ఫార్ములా తయారు చేయునప్పుడు ఈ పదార్థాలను కూడా లెక్కలోనికి తీసుకోవాలి.
- నాణ్యమయిన నీటి పి.హెచ్. 5-7 మధ్య ఉండాలి.
- త్రాగే నీరు తగ్గటం, కోళ్ళలోని వ్యాధికి మొదటి సూచన.

| వివరము | పి. పి. యమ్ లేక లీటరుకు మి॥ గ్రా॥ | |
|---|---|---|
| నైట్రేట్లు | 25 | |
| నైట్రైట్లు | 4 | ఎక్కువ ప్రమాదకరం |
| కరిగి ఉన్న ఘణ పదార్థములు అన్ని కలసి | 1000 | ఎక్కువ ఉంటే రెట్టలు పల్చబడతాయి |
| క్లోరైడు | 250 | |
| సల్ఫేట్లు | 250 | ఎక్కువ ఉంటే రెట్టలు పల్చబడతాయి |
| ఇనుము | < 0.3 | |
| మెగ్నీషియం | 125 | ఎక్కువ ఉంటే రెట్టలు పల్చబడతాయి |
| పొటాషియం | 20 | |
| సోడియం | 50 | ఎక్కువ ఉంటే రెట్టలు పల్చబడతాయి |
| మాంగనీస్ | 0.05 | ఎక్కువ ఉంటే రెట్టలు పల్చబడతాయి |
| ఆర్సెనిక్ | 0.5 | |
| ఫ్లోరైడ్ | 2 | |
| అల్యూమినియమ్ | 5 | |
| బోరాన్ | 5 | |
| కాడ్మియం | 0.02 | |
| కోబాల్ట్ | 1 | |
| కాపర్ | 0.6 | |
| లెడ్ | 0.02 | ఎక్కువ ఉంటే ప్రమాదకరం |
| మెర్క్యూరి | 0.003 | ఎక్కువ ఉంటే ప్రమాదకరం |
| జింక్ | 1.5 | ఎక్కువ ఉంటే ప్రమాదకరం |
| పి. హెచ్. | 6.3-7.5 | |
| బాక్టీరియా, అన్ని రకములు కలిసి | 1000 సిఎఫ్‌యు/ఎమ్ ఎల్ | |
| అన్ని రకముల కోలిఫార్మ్స్ కలిసి | 50 సిఎఫ్‌యు/ఎమ్ ఎల్ | |
| ఫీకల్ కోలిఫార్మ్ | 0 సిఎఫ్‌యు/ఎమ్ ఎల్ | |

# గాలి నాణ్యత

## గాలి ప్రసరణ (1000 కోళ్ళకు / గంటకు / ఘణపు మీటర్లలో)

| ఉష్ణోగ్రత | వయస్సు, వారాల్లో | | | | | |
|---|---|---|---|---|---|---|
| | 1 | 3 | 6 | 12 | 18 | 19+ |
| 32 | 340 | 510 | 1020 | 2550 | 5950 | 4650-9350 |
| 21 | 170 | 255 | 510 | 1275 | 2550 | 4250-5100 |
| 10 | 120 | 170 | 340 | 680 | 1870 | 2550-3400 |

- లేయరు షెడ్డులో ఉండ వలసిన ఉష్ణోగ్రత 18-25$^0$సి, తేమ శాతము 40-60%
- షెడ్డులో ఉండ వలసిన ఫాన్ల సామర్థ్యము 100 కిలోల కోళ్ళ బరువుకు, గంటకు 4 ఘనపు మీటర్లు.

- గాలి ప్రసరణ ఆవశ్యకత
  - షెడ్డులోని తేమ తగ్గించటం.
  - అధిక వేడిని తగ్గించటం.
  - ప్రతి కోడికి తగినంత ప్రాణవాయువు అందించటం.
  - కోళ్ళు శ్వాస ద్వారా విడిచిన బొగ్గు పులుసు వాయువు తీసి వేయటం
  - షెడ్డులో దుమ్మును తగ్గించటం.
  - గాలిలోని వ్యాధి కారక క్రిములను తగ్గించటం.
- షెడ్డులో ఫ్లాట్ ఫారం వద్ద ఉండ వలసిన వాయువులు
  - అమ్మోనియా < 25 పి.పి.యమ్.
  - కార్బన్‌డయాక్సైడు < 5000 పి.పి.యమ్.
  - కార్బన్‌మోనాక్సైడు < 50 పి.పి.యమ్.

# సున్నపురాయి ముక్కల పరిమాణము

| ముక్కల సైజు | స్టార్టరు, గ్రోయరు, డవలపర్ | ప్రి-లే | 17-37 వారములు |
|---|---|---|---|
| మెత్తగా (0-2 మీ.మీ) | 100% | 50% | 30% |
| పలుకులు (2-4 మీ.మీ) | - | 50% | 70% |

- సున్నపురాయి (లైమ్ స్టోన్) ముక్కల పరిమాణము అందులోని కాల్షియం కరిగే శక్తిని బట్టి మార్చాలి.
- కాల్షియం కరిగే శక్తిని బట్టి, దాణాలోని కాల్షియం నిష్పత్తిని మార్చుకోవాలి.
- ముదురు రంగులో ఉన్న సున్నపురాయిలో మెగ్నీషియం వంటి పదార్థాలు ఉండటం వలన, దాని కరుగుదల, కాల్షియం లభ్యత తగ్గుతాయి.
- గవ్వ ముక్కలు (షెల్ గ్రిట్) లోని కాల్షియం లభ్యత ఎక్కువ.




మెత్తని సున్నపు రాళ్ళు (0-2 మీ.మీ)




సున్నపురాయి పెద్దముక్కలు (2-4 మీ.మీ.)

## కోళ్ళ దాణాలో మొక్కజొన్న ముక్కల పరిమాణము

- సరైన దాణా జల్లెడ, దాణాలోని ముక్కలను, సైజును బట్టి వేరు చేస్తుంది.
- ఫీడుమిల్లు, సైలోలు, మేత తొట్టెలలోని నమూనాలను సేకరించి, ముక్కల పరిమాణాన్ని కొలవాలి.



హై-లైన్ దాణా జల్లెడ

**దాణా ఎక్కువ మొత్తగా ఉంటే**

- తినే దాణా, దాని అరుగుదల తక్కువగా ఉంటాయి.
- షెడ్డులో ధూళి పెరుగుతుంది.

**దాణాలో పలుకులు మరీ పెద్దవిగా ఉంటే**

- కోళ్ళు పలుకులను మాత్రం ఏరి తిని, మొత్తని భాగాన్ని వదలి వేస్తాయి. దీని వలన దాణాలో సమతుల్యం తగ్గిపోతుంది.

## దాణా పలుకుల పరిమాణం ఉండ వలసిన పద్ధతి

| పలుకుల పరిమాణము | చిక్స్ | గ్రోయర్ | డవలపర్ | లేయర్ |
|---|---|---|---|---|
| < 1 మీ.మీ. | 1-3 మీ.మీ క్రంబుల్ దాణాలో మెత్తని భాగం 10% మించరాదు | < 15% | < 15% | < 15% |
| 1-2 మీ.మీ. | | 45-60% | 25-35% | 20-30% |
| 2-3 మీ.మీ. | | 10-25% | 25-40% | 30-40% |
| > 3 మీ.మీ. | | - | 5-10% | 10-15% |

మరిన్ని వివరముల కొరకు www.hyline.com లోని “Feed Granulometry” అనే వ్యాసాన్ని చూడండి.

**ఉత్తమ పద్ధతులు**

- మధ్యాహ్నం 3-4 గంటలు దాణా వెయ్యకుండా ఆపితే, కోళ్ళు మెత్తని దాణాను కూడా తింటాయి. తినే దాణాలో సమతూకం సాధించటానికి, ప్రతిరోజు కోళ్ళు మెత్తని పలుకులను కూడా తినాలి.
- దాణాలో 0.5% కొవ్వు లేక నూనె కలపటం వలన దాణాలో మెత్తని పలుకులను వేరు పడకుండా కలిపి ఉంచటం తేలిక అవుతుంది.
- వేసవిలో ఎక్కువ దాణా తినటానికి, క్రంబుల్ దాణానుకాని పెద్ద పలుకుల దాణాను కాని ఇవ్వాలి.

# హై-లైన్ డబ్ల్యు-80 కోళ్ళలో వయస్సును బట్టి దాణాలోని మార్పులు




## గ్రుడ్డు బరువు నియంత్రణ

- ప్రతి బాచ్‌లోను గ్రుడ్డు బరువును జాగ్రత్తగా గమనిస్తూ, బరువును నియంత్రించిటానికి దాణాలో అవసరమయిన మార్పులను చేయాలి.
- చిన్న గ్రుడ్లు కావాలంటే, ముందు నుండి జాగ్రత్త పడాలి.
- తినే దాణాను, అందులోని అమైనో ఆసిడ్లను, నియంత్రించడం ద్వారా గ్రుడ్డు బరువును ఆదుపులో ఉంచవచ్చును.
